# కదం తొక్కిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

## - విజయవంతమైన కార్నర్ మీటింగ్





**తొలి సమయం, వనపర్తి ఫిబ్రవరి 09**

కార్యకర్తలలో జోష్ పెంచిన నిరంజనుడి ప్రసంగం.ఈరోజు మున్సిపల్ ఎన్నికల చివరి రోజు సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గౌరవ స్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ వేలాది మంది కార్యకర్తలతో జరిగింది.ఈ సందర్భంగా మాజీ శాసన మండలి అధ్యక్షులు స్వామి గౌడ్ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు.గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడిన ముఖ్యాంశాలు.తెలంగాణ రాష్ట్రం సాధించిన మహనీయుడు కె.సి.ఆర్ కె.సి.ఆర్ పోరాటం,అభివృద్ధి మన ముందు ఉంది.తెలంగాణ రాకముందు 14లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందింది. కె.సి.ఆర్ వచ్చిన తర్వాత ఒక కోటి ఇరువై లక్షల సాగు నీళ్లు అందించారు కరెంటు కోతలను నివారించిమిగులు కరెంట్ తెచ్చింది కె.సి.ఆర్.ఉన్న కరెంట్, మంచినీళ్ళు సరఫరా చేయడానికి కాంగ్రెస్ పార్టీకి చేతనైతలేదు పరిశ్రమలు వచ్చి 16లక్షల ఉద్యోగాలు వచ్చాయి ఐ.టి అభివృద్ధితో 19లక్షల ఉద్యాగాలు వచ్చాయి.వలసలు నివారించి వేరే ప్రాంతము వాళ్ళు బ్రతుకుదెరువు కోసం వలస వచ్చే పరి స్థితి కె.సి.ఆర్ కల్పించారు.200ఆసరా పింఛన్లు 2000వేల చొప్పున 40లక్షల మందికి కె.సి.ఆర్ అందించారు.వనపర్తిలో 3420 డబల్ బెడ్ రూమ్స్ నిర్మించాం.మహిళకు 2500 కుటుంబములో 4గురు ఉంటే 10వేలు వస్తాయని ఆశపడ్డారు. తులం బంగారం ఇస్తామంటే నమ్మారు.రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచారు.యూరియా బస్తా కోసం లైన్ కట్టాల్సిన దుస్థితి తెచ్చింది కాంగ్రెస్ పార్టీది.11సార్లు రైతుబంధు నా హయాములో 72వేల 500కోట్ల రైతు బంధు సకాలములో అందించాము. విద్యార్థినులకు స్కూటీలు రాలేదు, ఉద్యోగాలు రాలేదు.దశాబ్దాల కల రోడ్ల విస్తరణ పూర్తి చేసిన ఘనత మాది.10శాతం మిగిలిన రోడ్ల విస్తరణ పూర్తి చేయలేని చేతకాని తనం కాంగ్రెస్ పార్టీది.కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మరోసారి మోసం జరుగుతుంది.రెండేండ్లలో పీకి కట్టలు కట్టింంద్రు మరో రెండేండ్లలో ఎట్లా చేస్తారో ఆలోచన చేయండి. మున్సిపల్ ఎన్నికల విజయంతో కె.సి.ఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం.గురుకుల పాఠశాలలు 200 ఉంటే కె.సి.ఆర్ 11వందల గురుకుల పాఠశాలలు పెట్టి పేద విద్యార్థులను చదివించారు. గురుకులాలు నిర్వీర్యం చేసి 64మంది విద్యార్థుల ఆత్మహత్యలు జరిగాయి.పాలన చేతకాని కాంగ్రెస్ కె.సి.ఆర్ ను తిట్టడం పనిగా పెట్టుకున్నారు.విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్స్ ఇవ్వలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.జిల్లా తెచ్చి 10వేల మందికి ఉపాధి కల్పిస్తే జిల్లాను రద్దు చేస్తామని సి. ఎం ఎవరని ప్రశ్నించారు.మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడిన ముఖ్యాంశాలు నిరంజన్ రెడ్డికి ముందు నిరంజన్ రెడ్డి తర్వాత అభివృద్ధి చూడండి.మీ ఆత్మబంధువు నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చండి.ప్రజలు ఇచ్చిన బిరుదు నీళ్ల నిరంజన్ రెడ్డి సార్థకత చేసుకున్న నాయకుడు నిరంజన్ రెడ్డి. అభివృద్ధి శ్వాసగా ఎంచుక్కున నాయకుడు నిరంజన్ రెడ్డి.నిరంజన్ రెడ్డి తెచ్చిన విద్యా సంస్థల ద్వారా చదువుకుంటున్న విద్యార్థులు ఈరోజు నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారు.నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి వల్ల ప్రజల ఉపాధి పెరిగి ఆర్థికంగా పురోగతి సాధించారు. చెరువులను పునర్నిర్మించిన నిరంజనుడు రాజులను మించిన రాజు.కె.సి.ఆర్ తెలంగాణ వల్ల నిరంజన్ రెడ్డి ముందు చూపువల్ల జిల్లా కలెక్టర్,ఎస్.పి కార్యాలయం 55 రకాల కార్యాలయాలు ఏర్పాటు అయినాయి దీనితో 10వేల మందికి ఉపాధి దొరికింది.అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ.మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,ఆటో కార్మికులకు



15000అని చెప్పి మోసం చేశారు.ఉద్యోగులకు డి.ఏలు, పి.ఆర్.సిలు లేవు.టౌన్ హాల్, సమీకృత మార్కెట్ సముదాయం, వ్యవసాయ మహిళా కళాశాల, వే సైడ్ మార్కెట్,తెచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి కె.సి.ఆర్ సుపరిపాలన, నిరంజనుడి ప్రజాపాలన కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో 31మంది బి.ఆర్.ఎస్ అభ్యర్థులు, ఇద్దరు సి.పి.ఎం అభ్యర్థులు మరియు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి. శ్రీధర్,పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,గంధం. బాలపీరు, వేణుగోపాల్, గులాం ఖాదర్ ఖాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్ సయ్యద్. జమీల్, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు కృష్ణా నాయక్ , జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, అమ్మపల్లి.శ్రీనివాస్ రెడ్డి,భీమన్న,మధుసూదన్ రెడ్డి,దయాకర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలపై పకడ్బందీ నిఘా

### ఇల్లందు పోలీసు వారి హెచ్చరిక



**తొలి సమయం,ఇల్లందు;ఫిబ్రవరి, 09.**

ఇల్లందు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి భయానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇల్లందు డీఎస్పీ యు వెంకన్న బాబు తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ కఠిన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందన్నారు. చెక్‌పోస్టులు, వీడియో పర్యవేక్షణ బృందాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు.ఓటర్లను డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలతో ప్రభావితం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎలాంటి ర్యాలీలు, సభలు లేదా ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. బయట నుంచి వచ్చిన వ్యక్తులు నిర్ణీత సమయానికి మున్సిపల్ పరిధిని విడిచిపెట్టాలని ఆదేశించారు. ప్రజలు ఎన్నికల నియమాలను గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని, ఓటర్లు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# ఓటు వేసి గెలిపించగలరని మద్దతు పలికిన మడత వెంకట్ గౌడ్

### ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని రేఖ స్వరూప రవిశంకర్ కు మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్, ఏక్త హౌస్ టీం



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి09**

ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని రేఖ.స్వరూప రవిశంకర్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని ప్రత్యేక మద్దతు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ,ఏక్తా హౌస్ టీం సభ్యులు వారిని ఈరోజు ప్రత్యేక మద్దతు తెలుపుతూ వారిని ఆహ్వానించి 8 వవార్డు ప్రచారంలో పూర్తిగా నిమగ్నమై వారు కి ఓటు వేసి గెలిపించగలరని మద్దతు పలికిన మడత వెంకట్ గౌడ్.

# ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్‌దే

### ప్రచారంలో పాల్గొన్న కోరం కనకయ్య మువ్వా విజయబాబు మల్లిబాబు యాదవ్

**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 09**

గతంలో ఎన్నో పార్టీలు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నప్పటికీ, ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ జెడ్పీటిసి డిసిసిబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార ప్రచార పర్వం సోమవారంతో ముగియనుండగా ఇల్లందు మున్సిపాలిటీలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎలాగైనా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కోరం కనకయ్య మువ్వా విజయ్ బాబు మల్లి బాబు యాదవ్ డప్పుల మోతలతో, కోలాట నృత్యాలతో, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ



ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, ఈ బడ్జెట్లో పెన్షన్ల పెంపు ప్రక్రియ, అదేవిధంగా రైతుబంధు, లాంటి పథకాలు అమలు అవుతాయని, కేవలం రెండు సంవత్సరాల లోనే మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా 6 గ్యారంటీల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, వ్యక్తిగతంగా రాష్ట్ర మంత్రివర్యులు మనందరి, అభివృద్ధిని కాంక్షించే అభివృద్ధి ప్రదాత పొంగులేటి శీనన్న తో మాట్లాడి ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి, ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిని చేయకుండా ఆ పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని, ఇల్లందు అభివృద్ధి నిధులపై దృష్టి పెట్టకుండా వారి సొంత అభివృద్ధిపై దృష్టి పెట్టిన బిఆర్ఎస్ నాయకులను ఏం అభివృద్ధి చేశారని నిలదీయాలని, కారు మూడు ముక్కలయ్యే పరిస్థితి వచ్చిందని, వారి మాటలు ఎట్టి పరిస్థితుల నమ్మవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11 12 13 వ వార్డుల అభ్యర్థులు రంప రమ్య మడుగు సాయి సుధా, వెంకటలక్ష్మి జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు, రా రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య గింజల నర్సిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, ఫ్రాన్సిస్, శంకువార్ రాజు, బంటు ఐలయ్య, బాల ప్రసాదు ఎర్రం కుమార్, కోపెల్ల రవి, గంగరాజు, నన్నే బోయిన రవి మద్ది జంపయ్య,, మడుగు సాంబ, హరిబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.